క్లుప్తంగా

ఆరోగ్యవంతమైన సమాజమే ధ్యేయం

పూసపాటిరేగ: ఆరోగ్యవంతమైన సమాజమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని హైవే ఆథారిటీ మేనేజర్ పి. రామస్వామి అన్నారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై ఉన్న చెత్త, చెదారాలు తొలగించారు. ఆయనతో హైవే సిబ్బంది తులసీరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జొన్నవలసలో జగనన్న సురక్ష శిబిరం

విజయనగరం రూరల్: ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన 'జగన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా జొన్నవలసలో శనివారం వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంటా వెంకట రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి



సిబ్బంది సమస్య వింటున్న ఎస్పీ దీపిక

విజయనగరం క్రైమ్: జిల్లా పోలీస్‌శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, అందుకే పోలీస్ సంక్షేమ దివస్‌ను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో ఉద్యోగుల విన్నపాలను స్వీకరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

16వ వార్డులో అభివృద్ధి పనులు

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధి 16వ వార్డులో వివిధ అభివృద్ధి పనులను వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కౌన్సిలర్ పాండ్రంకి సత్యవతి, తదితరులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగ వైస్‌చైర్మన్ రామారావు మాట్లాడుతూ, డిసెంబర్‌లోగా మిగతా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాండ్రంకి సత్యనారాయణ, తుమ్ము నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది..

భోగాపురం: అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అన్నారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రెడ్డికంచేరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమంలో ఆయన పాల్గొని తనవంతు సాయంగా రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి రమణ, సచివాలయ కన్వీనర్ శీరపు గురునాథరెడ్డి, దల్లి బంగారురెడ్డి, వంశీరెడ్డి, దుర్గయ్య రెడ్డి, తోటయ్య, బొల్లింకల చిన్నయ్య, దుర్గారావు, నీలయ్య, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

గజలక్ష్మికి ప్రత్యేక పూజలు

విజయనగరం రూరల్: మండలంలోని దుప్పాడ గంగానగర్‌లో ఉన్న శ్రీ క్షేత్రమ్‌లోని అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరుని దేవాలయంలో గజలక్ష్మి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ ఆచార్యులు, శ్రీనివాస్ రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి స్నపనం, పంచామృతాభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థంలో వైభవంగా పౌర్ణమి పూజలు

నెల్లిమర్ల రూరల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో క్షేత్ర పాలకుడైన ఉమా సదాశివాలయంలో శుక్రవారం పౌర్ణమి పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకుడు మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి అభిషేకాలు చేశారు. అనంతరం కుంకుమ పూజలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పినతాడివాడలో వైద్యశిబిరం

డెంకాడ: మండలంలోని పినతాడివాడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ స్వరూపారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు వైద్యసేవలందిస్తారని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉన్నత స్థాయిలో వైద్యం అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

హంజరాంలో...

సంతకవిటి: మండలంలోని హంజరాంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమలో భాగంగా శనివారం వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్.రఘునాథాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్పెషలిస్టు వైద్యులు హాజరవుతారని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

చెరువుల అభివృద్ధితో ఆహ్లాదకర వాతావరణం

● డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



పెద్ద చెరువు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

విజయనగరం: నగరంలోని చెరువులను అభివృద్ధి చేయడం ద్వారా ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుందని, తద్వారా ప్రజల ఆరోగ్యం మెరగవుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. తాము చేస్తున్న చెరువుల అభివృద్ధిని కొంతమంది ఆకతాయిలు అడ్డుకుంటున్నారని, అటువంటి వారిని వదిలిపెట్టమని స్పష్టం చేశారు. నగరంలోని పెద్ద చెరువు, అయ్య కోనేరు, నీలాటి చెరువులను శుక్రవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. పెద్ద చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు ఏమేరకు వచ్చాయో, వాటి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. నీలాటి చెరువు వద్ద గత రాత్రి విద్యుత్ దీపాలను ఆకతాయిలు దొంగలించారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నిందితులను శిక్షించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ, నగరంలోని చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. ఇందులో భాగంగా దుర్గంధభరితంగా ఉండే పెద్ద చెరువును ప్రక్షాళన చేసి, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేశామన్నారు. నగర పరిధిలో ఎనిమిది అంతర్గత కాలువల ద్వారా చెరువులోకి చెత్తాచెదారాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు చేరేవని.. ప్రస్తుతం చెత్త రాకుండా గార్బిన్ వాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగర అభివృద్ధికి, చెరువుల సుందరీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసరావు, ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు యడ్ల రాజేష్, బొద్దురు లక్ష్మణరావు, కిరణ్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వావలంబన దిశగా పరిశోధనలు జరగాలి

● ఆధ్యాత్మిక గురువు అజిత్‌కుమార్ ఆచార్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రసిద్ధ ఆధ్యాత్మిక గురువు అజిత్‌కుమార్ ఆచార్య

డెంకాడ: స్వావలంబన్ భారత్ దిశగా యువత పరిశోధనలు చేయాలని ప్రసిద్ధ ఆధ్యాత్మిక గురువాడు అజిత్‌కుమార్ ఆచార్య అన్నారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతుల్లో భాగంగా ఎ టాక్ ఆన్ యూ ఆర్ ది మాస్టర్ ఆఫ్ యువర్ డెస్టినీ పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 140 కోట్ల జనాభా ఉన్న యువ భారత దేశం నేడు ప్రపంచ సవాళ్లను ఎదిరించి నిలిచి మరోసారి తన పేరును నిలుపుకుందన్నారు. విద్యార్థులు పఠన సామర్థ్యంతో పాటు భావోద్వేగ మేధస్సు పెంపొందించుకోవాలన్నారు. అందుకు ఇంజినీరింగ్ విద్యతో పాటు అంతర్గత ఇంజినీరింగ్ భావాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పి.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, విభాగాధిపతి దర్గాశైలజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావుకు అభినందనలు



జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు.వైఎస్సార్‌సీపీ నాయకులు

డెంకాడ: జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా మజ్జి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అభినందలు తెలిపారు. జెడ్పీ చైర్మన్ చిన్నశ్రీను ఇంటికి వెళ్లి ఆయనకు దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బడుకొండ లక్ష్మి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాజయోగ ద్వారా మానసిక రుగ్మతలు దూరం

● బ్రహ్మకుమారీస్ జాయింట్ చీఫ్ రాజయోగిని సంతోష్ దీదీజీ



మాట్లాడుతున్న బ్రహ్మకుమారీస్ జాయింట్ చీఫ్ రాజయోగిని సంతోష్ దీదీజీ

విజయనగరం టౌన్: రాజయోగ అభ్యసనం ద్వారా మానసిక రుగ్మతలు దూరమవుతాయని బ్రహ్మకుమారీస్ జాయింట్ చీఫ్ రాజయోగిని సంతోష్ దీదీజీ అన్నారు. పట్టణంలోని ఉన్న బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రం 42వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మౌంట్ అబూ నుంచి విచ్చేసిన జాయింట్ చీఫ్ సంతోష్ దీదీజీ మాట్లాడుతూ , నేటి సమాజంలో ప్రతిఒక్కరూ మెడిటేషన్ సాధన చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రాల జిల్లా ఇన్‌చార్జ్ అన్నపూర్ణ, జేఎన్‌టీయూ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సరస్వతి, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ డీవీజీ శంకరరావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, పరిసర ప్రాంతాలకు చెందిన బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

కొండగుంపాంలో 'మేరీ మట్టి - మేరీ దేశ్'



విద్యార్థులచే పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని కొండగుంపాం ఉన్నత పాఠశాలలో మేరీ మట్టి – మేరీ దేశ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులచే గ్రామంలో మట్టిని సేకరించి కళశాలు తయారు చేయించారు. అనంతరం హెచ్‌ఎమ్ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో విద్యార్థులచే పంచప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులంతా దేశం గొప్పతనాన్ని తెలుసుకొని మంచి పౌరులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గణనాథుడికి సహస్ర దీపాలంకరణ

విజయనగరం టౌన్: నగరంలోని రంగాలవీధి 25వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద శుక్రవారం సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రవి, సురేష్, సతీష్, శ్రీను, బండికుమార్, స్వామి, సాయి, గోవింద్ తదితరులు తెలిపారు.



నందీశ్వరుని మీద కూర్చొన్న గణనాథుడి రూపం చుట్టూ వెలిగించిన దీపాలు

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

నెల్లిమర్ల: నగర పంచాయతీలోని 8 వార్డు సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్ మాట్లాడుతూ, 14 పోస్టులకు గాను 31 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు. ఎంపికైన వారి జాబితా శనివారం ప్రకటిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ టీవీఎస్ విశ్వేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎ. రాజ్యలక్ష్మి, సీనియర్ సహాయకుడు వైఎస్‌సీహెచ్ పాపయ్య రాజు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెలలో నష్ట పరిహారం

● ఆర్డీఓ సూర్యకళ



బైరెడ్డిపాలెంలో భూములను చదును చేస్తున్న దృశ్యం

భోగాపురం: అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా బైరెడ్డిపాలెం, రాళ్లపాలెం, అమాటాం రావివలస మీదుగా నిర్మించబోయే అప్రోచ్ రోడ్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు వచ్చే నెలలోనే పూర్తి స్థాయిలో నష్ట పరిహారం చెల్లిస్తామని ఆర్డీఓ సూర్యకళ తెలిపారు. బైరెడ్డిపాలెంలో ఆర్డీఓ, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో జీఎంఆర్ సంస్థకు చెందిన సిబ్బంది విమానాశ్రయ అప్రోచ్ రోడ్డుకు సంబంధించిన భూముల్లో శుక్రవారం చదును పనులు చేపట్టారు. ఈ సమయంలో కొంతమంది రైతులు మాకు నష్ట పరిహారం చెల్లించకుండ మా భూములను ఎలా చదును చేస్తారని ప్రశ్నించారు. దీంతో ఆర్డీఓ సూర్యకళ కలుగజేసుకుని వచ్చేనెల 30వ తేదీ లోపు రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. తహసీల్దార్ చింత బంగార్రాజు, డీటీ ఎస్. శ్రీనివాసరావు, రెవెన్యూ, జీఎంఆర్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అధ్యక్షతన సమావేశం రేపు

డెంకాడ: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అక్టోబర్ ఒకటో తేదీన ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయవర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి.. జగనన్న సురక్ష కార్యక్రమాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ఎంపీపీ, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు, వివిధ విభాగాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

విజయనగరం ఫూల్‌బాగ్: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ ఐదో తేదీన విశాఖపట్నంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎల్బీజీ భవనంలో బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే నినాదంతో స్టీల్‌ప్లాంట్ సాధించుకున్నారన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయాలనుకోవడం తగదన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రెడ్డి శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పీడీఎస్ బియ్యం వేలం

విజయనగరం అర్బన్: మండల పరిధిలో 6ఏ కేసుల్లో ఇటీవల సీజ్ చేసిన పీడీఎస్ బియ్యాన్ని శనివారం స్థానిక దాసన్నపేట ఎంఎల్‌ఎస్ పాయింట్ వద్ద వేలం వేయనున్నట్లు తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాసన్నపేట ఎంఎల్‌ఎస్ పాయింట్ విజయనగరం-1, 2లో 175.76 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం నిల్వలున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు రూ.5 వేల ధరావత్తు చెల్లించి ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అయ్యే వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

స్వామినాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటు

నెల్లిమర్ల: వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ మృతి వ్యవసాయరంగానికి తీరని లోటని రైతు సంఘ నాయకుడు కిల్లంపల్లి రామారావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ చేసిన పరిశోధనల వల్ల రైతులకు మేలు జరిగిందన్నారు. అంతేకాకుండా డాక్టర్ స్వామినాథన్ వ్యవసాయ రంగంలో హరిత విప్లవాన్ని తీసుకువచ్చి భవిష్యత్ తరాలకు దారి చూపారని కొనియాడారు.

నగరంలో 2కే రన్

విజయనగరం అర్బన్: పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు నగర వీధుల్లో శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. 'స్మార్ట్ లివింగ్' ప్రోగ్రాంలో భాగంగా 'బి హెల్దీ – బీ హ్యాపీ' కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకుడు వి.శ్రీనివాసరావు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్‌బాబు, పాఠశాల యోగా ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల డీన్‌లు సత్యనారాయణ, శ్రీ సాయి కిశోర్, సూర్యచంద్ర, అప్పలనాయుడు పాల్గొన్నారు.

వ్యర్థాల తొలగింపు



కోరుకొండ రైల్వేస్టేషన్ వద్ద వ్యర్థాలు ఏరుతున్న విద్యార్థులు

విజయనగరం రూరల్: కోరుకొండ సైనిక్ పాఠశాల విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా కోరుకొండ గ్రామం, రైల్వే స్టేషన్, సైనిక్ పాఠశాల ఆవరణలో శుక్రవారం వ్యర్థాలు ఏరివేశారు. అనంతరం విద్యార్థులకు చెట్ల పెంపకం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సుమారు 570 మంది క్యాడెట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

28 మంది విద్యార్థులు ఉత్తీర్ణత

కోరుకొండ సైనిక్ పాఠశాలకు చెందిన 2023- 24 బ్యాచ్ 12వ తరగతి విద్యార్థులు 28 మంది ఎన్‌డీఏలో ప్రవేశించడానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్, గ్రూప్ కెప్టెన్ ఎస్ఎస్ శాస్త్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి



ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుకు జగనన్న సురక్ష వైద్య శిబిరాల షెడ్యూల్‌ను అందజేస్తున్న డాక్టర్లు, ఇతర అధికారులు

● ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

డెంకాడ: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఈనెల 30వ తేదీ నుంచి జరగనున్న జగనన్న సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నియోజకవర్గ జేఏఎస్ నోడల్ అధికారి డాక్టర్ ఆర్.అచ్యుతకుమారి, ఇతర అధికారులు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడును మోపాడలో అతని స్వగృహంలో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల షెడ్యూల్‌ను అందజేశారు. శిబిరాల సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, మోపాడ, పూసపాటిరేగ డాక్టర్లు పీవీవీ మోగితాబాల, రాజేష్‌వర్మ, ఎంపీహెచ్ఈఓ సీహెచ్ సత్యనారాయణ, ఎంపీహెచ్ఎస్ ఎస్.సూరిబాబు, ఎల్‌టీ గోవింద్, భక్తవత్సలం, తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా అమలు..

నెల్లిమర్ల: గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని మండల ప్రత్యేకాధికారి వి. శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ, 30 నుంచి గ్రామాల్లో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ డి. ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు

పరిశీలన..

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించబోయే శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలను నగర పంచాయతీ కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్, యూపీహెచ్‌సీ డాక్టర్ సమీరా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై ఆరా తీశారు. అనంతరం నగర పంచాయతీ పర/ ధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పరిశీలించి, సిబ్బంది పలు సూచనలు చేశారు.

బైరెడ్డిపాలెంలో..

భోగాపురం: మండలంలోని బైరెడ్డిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలందరూ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోరుకొండలో చంద్రయాన్ -3 విజయోత్సవాలు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



చంద్రయాన్- 3 విజయోత్సవ వేడుకల్లో సైనిక పాఠశాల విద్యార్థులు

విజయనగరం రూరల్: కోరుకొండ సైనిక్ పాఠశాలలో చంద్రయాన్- 3 విజయోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్యాడెట్లలో దేశభక్తి స్ఫూర్తిని, మిషన్ విజయవంతంపై గర్వ భావన పెంపొందించే లక్ష్యంతో సైనిక్ పాఠశాల సొసైటీ ఆధ్వర్యంలో ఏడాది పాటు కార్యచరణ రూపొందించారు. ప్రతి 15 రోజుల ప్రాతిపదికన వివిధ కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా రెండు రోజులపాటు 6, 7, 8 తరగతుల విద్యార్థులకు చంద్రయాన్- 3 అంశంపై పోస్టర్ మేకింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవాలి



ఉపాధ్యాయులతో ఈఎండీపీ మేనేజర్ నరేష్

నెల్లిమర్ల రూరల్: విద్యార్థులు సృజనాత్మక నైపుణ్యంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని ఈఎండీపీ జిల్లా మేనేజర్ కాకర నరేష్ సూచించారు. మండలంలోని కొండగుంపాం ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు పలు అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్‌ఈఆర్‌టీ, సమగ్ర శిక్ష సంయుక్తంగా ఎంట్రప్రెన్యూరల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. విద్యార్థుల మనస్తత్వాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుగోపాలరావు, ఉపాధ్యాయుడు సత్యప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

● హరిత విప్లవ జ్యోతికి నివాళి



సంతాపం తెలుపుతున్న అధ్యాపకులు, విద్యార్థులు



స్వామినాథన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న దృశ్యం

భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ మృతికి ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి జిల్లాలోని ఆర్.సీతాపురంలో ఉన్న సెంచూరియన్ వర్సిటీ ఓపెన్ ఆడిటోరియంలో శుక్రవారం సంతాపం తెలియజేశారు. ఎంఎస్ స్వామినాథన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డీన్ డా.ఎం.దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి జ్యోతిని వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మన దేశంలో ఏ ఒక్కరూ ఆకలితో చనిపోకూడదు అనేదే స్వామినాథన్ ఆశయమన్నారు. వ్యవసాయ రంగంలో ధాన్యం, గోధుమల పంట అధిక దిగుబడికి అనేక పరిశోధనలు చేశారని తెలియజేశారు. చెన్నైలో అంతర్జాతీయ వరి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. వ్యవసాయ రంగంలో పరిశోధనలకు గానూ ఆయనకు అనేక అవార్డులు వరించినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ అనిల్ కుమార్, డీన్ డా.ఎస్.పి.నందా, డైరెక్టర్ (అడ్మిషన్స్) డా.దుర్గాప్రసాద్ పాఢి, డా.పి.కల్యాణ చక్రవర్తి, ఎం.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

– పర్లాకిమిడి